# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 26 | బుధవారం, 01 అక్టోబర్ 2025 | పేజీలు : 02




# స్టేషన్‌ఘనపూర్ రూపురేఖలు మారబోతున్నాయి

- మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు
- దేవాదుల 3వ దశ పనులకు రూ.1001 కోట్లు
- పనిలేని వారి మాటలు నేను పట్టించుకోను..
- స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్‌పూర్ :** నాకున్న ఏకైక లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ఏకైక ఎజెండా ప్రజల సంక్షేమం మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడారు.ఎన్నికల సమయంలో అవకాశం ఇస్తే ఘనపూర్ ను మున్సిపాలిటీ చేస్తా, నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం జనవరిలోనే మున్సిపాలిటీ చేశానని, మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో ఎక్కువ నిధులు మనకే వచ్చాయని తెలిపారు. మనపై ఉన్న ప్రేమతో ఎక్కువ నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పనులు అన్నింటిని ఏడాదిలో పూర్తి చేస్తానని అన్నారు. దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 పనులను కాంట్రాక్టర్లు చేయలేమని వదిలేసారని దింతో నాలుగు నియోజకవర్గాల పరిధిలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్న ఈ పనులను పూర్తి చేయాలనీ సీఎం దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే సవరించిన అంచనాలతో 1001 కోట్ల మంజూరు చేశారని తెలిపారు. దీని ద్వారా జఫర్ గడ్ మండలంలో ఉప్పుగల్ చెరువు, జఫర్ గడ్ పెద్ద చెరువును రిజర్వాయర్ గా చేసుకోబోతున్నామని, ఒక్క జఫర్ గడ్ మండలంలోనే 10వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఏడాది కాలంలో దేవాదుల పెండింగ్ పనులు, గండి రామారం కుడి కాలువ మరియు లిఫ్ట్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వెల్లడించారు. పనిలేని వారి మాటలు నేను పట్టించుకోనని, నా లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం మాత్రమేనని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని, అందురూ ఒకే పార్టీ వారు ఉంటే అభివృద్ధి సుగమం అవుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ పార్టీ, ఏ ప్రభుత్వం తీసుకొని సహసోపేత నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, గవర్నర్ కు పంపించినట్లు తెలిపారు. బిసిలపై ప్రేమ ఓలకబోసే పార్టీలు బిసి రిజర్వేషన్లకు మద్దత్తు తెలపాలని కోరారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాలని, ఎవరైనా కోర్టుకు వెళ్లినా కేసులు ఉపసంహారించుకోవాలని కోరారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు రావాలని, అనవసరపు మెలికలు పెట్టి బిసిల అవకాశలను దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనార్

**పాలకుర్తి వాణి,హైదరాబాద్ :** హైదరాబాద్ పోలీస్ కమిషనర్గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగేండ్లుగా ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సజ్జనార్ను.. మూడు రోజుల క్రితం ప్రభుత్వం హైదరాబాద్ సీపీగా బదిలీ చేసింది. ఇప్పటి వరకు సీపీగా ఉన్న సీవీ ఆనందన్ను హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ట్రాన్స్ఫర్ చేసింది. దీంతో మంగళవారం ఉదయం సీపీ కార్యాలయంలో ప్రత్యేక పూజల అనంతరం సీవీ ఆనంద్ నుంచి సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు.



## పకడ్బందీగా ఎన్నికల విధులు

- సమన్వయంతో పని చేయాలి
- ఎన్నికల నియామవళి పైన పూర్తి అవగాహన ఉండాలి
- ప్రిపరేషన్, నిర్వహణకి ప్రాధాన్యం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

2

# పకడ్బందీగా ఎన్నికల విధులు

- సమన్వయంతో పని చేయాలి
- ఎన్నికల నియామావళి పైన పూర్తి అవగాహన ఉండాలి
- ప్రిపరేషన్, నిర్వహణకి ప్రాధాన్యం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయము గా పని చేయాలనీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కి సంబందించి నోడల్ అధికారులకు, రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకి ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధన ల పైన శిక్షణ కార్యక్రమం మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యి. మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు.మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.నామినేషన్ల స్వీకరణ నుండి ఫలితాల ప్రకటన వరకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు చెక్ లిస్ట్ తయారు చేసుకోవాలన్నారు.మోడల్ కోడ్ ప్రతులు రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు అందించి వాటిని అమలు చేసేలా చూడడం, ఎన్నికల ఖర్చుకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించడం,మొదల గు అంశాల పైన ఎన్నికల నియమ నిబంధనలపైన పట్టు ఉండాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్( స్థానిక సంస్థ లు) మాట్లాడుతూ మ్యాన్ పవర్, బ్యాలట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, మాడల్ కోడ్ అఫ్ కండక్ట్, బ్యాలట్ పేపర్ ముద్రణ తదితర ఎన్నికల నిర్వహణ బాధ్యత లను చేపట్టే నోడల్ అధికారులు తమ విధులను జాగ్రత్త గా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా పరిషత్ అదనపు సీఈఓ సరిత, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వో లు, ఏ ఆర్వో లు, మాస్టర్ ట్రైనర్ లు రామరాజ్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## దుర్గామాతగా బాలాజీ నగర్ ఎల్లమ్మ తల్లి



**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో నవరాత్రి సందర్భంగా అమ్మవారు తొమ్మిదో రూపం అయిన దుర్గామాత అలంకరణలో దర్శనమిచ్చారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని దుర్గుతులు పోగొట్టాలని భక్తులు వేడుకున్నారు. అనంతరం సామూహిక కుంకుమార్చనలు చేయించారు. అమ్మవారికి ఎరుపు రంగు చీరతో ఎరుపు రంగు పూలతో దేదిప్యమానంగా అలంకరించి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మారుపాక శ్యాం ప్రసాద్, దూడల శోభారాణి, లగిశెట్టి పద్మావతి,కన్న జ్యోతి, గట్టు విజయ, వీణ, తూముకుంట్ల విజయ, మినీలాపురం శోభా, కొలనుపాక సునీత, మాదారపు కల్పన, లలిత, జ్ఞానమ్మ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతకు పూజలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేద పండితులు ప్రముఖ పురోహితులు గంగు రఘు శర్మ వేద మంత్రోచ్చరణ మధ్య నిర్వహించిన శ్రీ చండీ మహా హోమం నిర్వహించారు. బి.ఆర్.ఎస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షుడు పసునూరి. నవీన్ మాలశ్రీ దంపతులు పాల్గొన్నారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముగిసిన జాతీయ సేవా పథకం


**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడకండ్ల మండలం ముంద్రాయి గ్రామం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఏడు రోజుల శీతాకాల శిబిరాన్ని ముగింపు కార్యక్రమానికిఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక్ ధరావత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగించుకోవాలని, గత చరిత్రను తెలుసుకోవాలి విద్యార్థులు సెల్ ఫోన్ లను చూసుకుంటూ సమయాన్ని వృధా చేయడం కన్నా పుస్తకాలను మేధావుల చరిత్రను తెలుసుకొని విద్యావేత్తలు కావాలని సమాజానికిఉపయోగపడాలని సూచించారు. చదువుకుంటూనే భవిష్యత్తు ఉంటుందని సమాజంలో విద్యార్థులకు గుర్తింపు ఉంటుందని అన్నారు.అందువలన ప్రతిరోజు కొత్తదనాన్ని కనుక్కోవాలని కొత్త విషయాల గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తూ ఉంటే అది సమాజానికి తల్లిదండ్రులకు విద్యను నేర్పించిన గురువులకు పేరు తెచ్చిన వాలవుతారని తెలిపారు.ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బానోతు జాంబ నాయక్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



## విశ్వ కళ్యాణమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న సంస్థ ఆర్ఎస్ఎస్ అని రిటైర్డ్ టీచర్ ముచ్చింతల ప్రసాద్ రావు అన్నారు. పంచ పరివర్తన ద్వారానే సమాజ పరివర్తన సాధ్యం ఆర్ఎస్ఎస్ ప్రచారక్ భూరుగుల.రామాచారి అన్నారు. పాలకుర్తి కేంద్రం లో విశేషంగా విజయదశమి ఉత్సవాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం జెన్ కో శాఖ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వక్తగా హాజరై ఆర్ఎస్ఎస్ ప్రచారక్ భూరుగుల. రామాచారి మాట్లాడుతూ, ఆర్.ఎస్.ఎస్ దేశంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తోందని, ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సంస్థ సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని, ఇటువంటి సేవా భావం అందరికీ ఆదర్శమని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు 'పంచ పరివర్తన' కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. ఆర్.ఎస్.ఎస్ స్వయంసేవకులు సమాజాన్ని సంఘటితం చేసి వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యం చేశారని తెలిపారు. కార్యక్రమంలో సంపర్క ప్రముఖ్ వర్రె కుమారస్వామి , చిలకమర్రి సోమేశ్వర్ ఖండ ధర్మయాగరణ సంయోజక్, స్వయం సేవకులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కమిటీ ఎన్నిక



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండలం కమిటీనీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ నియమించారు. ఉపాధ్యక్షులు రాణ ప్రతాప్ చారి, మామిళ్ళ వెంకన్న, కొడిశాల యాదగిరి, పబ్బ సంతోష్, జనరల్ సెక్రటరీలు క దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, పూజారి మహేష్, కార్యదర్శులు ఘన ఘన రాజు భువనగిరి శ్రీనివాస గాంధారి కాంతమ్మ ఈర్ల రాజు కోశాధికారి బాలగాని మహేష్,లను మండల కమిటీలో నియమించినట్లు మండల అధ్యక్షుడు మారం రవికుమార్ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు భాజపా గెలుచుకునేందుకు ఈ కమిటీ సభ్యులు శాయశక్తుల కృషి చేస్తారని, ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని అన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341